
# బుజ్జిపిట్టల కథ



అది ఒక చిన్న ఊరు.

ఆ ఊరిలో ఒక ఇల్లు. ఇంటి ముందర ఒక పెద్ద మామిడిచెట్టు. ఆ చెట్టుపైకి కాకులు, పిట్టలు, కోకిలలు ఇంకా అనేక రకాల పక్షులు వచ్చేవి. ఆడేవి. పాడేవి. కొన్నయితే అక్కడే గూడుకట్టుకుని ఉండేవి. వేసవికాలం వచ్చిందంటే మామిడిచెట్టు తియ్యని మామిడి పళ్ళనిచ్చేది. ఆ చెట్టంటే పక్షులన్నిటికీ ఎంతో ఇష్టం. ఇంటివాళ్ళు కూడా ఆ చెట్టును ఎంతో ప్రేమగా పెంచేవారు. చెట్టు దగ్గరకు సేద దీరడానికి వచ్చిన పక్షులకు నీళ్ళు పెట్టేవాళ్ళు. తినడానికి ధాన్యాలు చల్లేవాళ్ళు. ఇట్లా కాలం హాయిగా గడిచిపోతుండగా, హఠాత్తుగా ఆ కుటుంబం వ్యాపారం నిమిత్తం వేరే ఊరికి వెళ్ళిపోవలసి వచ్చింది. పక్షులన్నీ చాలా బాధపడ్డాయి.

కొంతకాలానికి ఆ యింటిలోకి వేరే కుటుంబం వచ్చింది. ఆ కుటుంబంలో భార్యా, భర్త, వాళ్ళ చిన్నపాప ఉన్నారు. పక్షులన్నీ కొత్తవాళ్ళనూ, అందులో ముద్దులొలికే చిన్నపాపను చూసి సంతోషపడ్డాయి. కానీ ఆ ఇంటామెకు ఈ పక్షులు ఇంటిముందు వాలితేనే చిరాకు. "ఛీఛీ! పాడు పిట్టలు. ఒకటే అరుపులు" అని విసుక్కునేది. మహా పిసినారి అయిన ఆమె భర్త "అయ్యయ్యో! ఈ మాయదారి పక్షులన్నీ వచ్చి పళ్ళను పాడుచేస్తున్నాయి" అని అరుస్తూ ఒక పెద్ద కట్టె తీసుకుని వాటిని తరిమేసేవాడు.

పక్షులన్నిటికీ చాలా బాధయింది. అవేమో మామిడిచెట్టును వదల్లేవు. అట్లా అని రోజూ ఆ భార్యా, భర్తల తిట్లూ, శాపనార్థాలు భరించలేవు.

అన్నీ సమావేశమయ్యాయి. ఎలాగైనా వాళ్ళకు బుద్ధిచెప్పాలనుకున్నాయి. ముందుగా వాటి తరఫున ఒక రాయబారిని పంపి ఆ భార్యాభర్తలకు నచ్చజెప్పాలనుకున్నాయి. ఆ పనికోసం ఒక బుజ్జిపిట్టను ఎన్నుకున్నాయి. ఆ బుజ్జిపిట్ట మర్నాడు ఉదయాన్నే ఆ ఇంటికి

ఎం.ఎ. వనజ

వెళ్ళింది. ఆ సమయంలో ఇంటామె బయట ఊడుస్తూ, కల్లాపి జల్లుతూ ఉంది. బుజ్జిపిట్ట మెల్లగా ఆమె దగ్గరగా వెళ్ళి...

*కోపము వద్దే మా తల్లీ!*
*కొట్టకు మమ్మూ ఓ తల్లీ!!*
*ఆడుదాం పాడుదాం!*
*అందరం కలిసి జీవిద్దాం!!*

అని తమ గోడు వినిపించింది.

అది వినగానే ఆమెకు కోపం వచ్చింది. "వేలెడంత లేవు, నువ్వా నాకు చెప్పేది. చంపేస్తా! మళ్ళీ కనబడ్డావంటే" అని చీపురుకట్టతో ఒక్క దెబ్బ వేసింది.

బుజ్జిపిట్ట భయంతో ఎగిరిపోయి, మిగతా పక్షుల దగ్గరకు వచ్చే సింది. పక్షులన్నీ బుజ్జిపిట్టకు తగిలిన దెబ్బను చూసి చాలా బాధపడ్డాయి. దగ్గరకు తీసుకుని గాయానికి మందురాశాయి. బుజ్జిపిట్టను ఆ ఇంటామె కొట్టిన వార్త ఆ ప్రాంతమంతా పాకిపోయింది. ప్రకృతిలోని చెట్టూచేమలు, చెరువులు మొదలయినవన్నీ ఈ 'మూర్ఖపు భార్యాభర్తలకు తగిన గుణపాఠం చెప్పాలను'కున్నాయి.

చివరకు ఆ ఇంట్లోని చిన్నారిపాపకు కూడా ఆ అమ్మానాన్నల మీద కోపం వచ్చేసింది. అన్నీ కలసి పథకం ఆలోచించాయి.

మర్నాడు పొద్దున్నే లేచి ఆ ఇంటామె ఆవు దగ్గరకు పాలు పిండడానికి వెళ్ళింది. ఎంత ప్రయత్నించినా ఆవు పాలు ఇవ్వలేదు. పైగా,

*పాలూ లేవ్, గీలూ లేవ్*
*బుజ్జిపిట్టను కొట్టినదానా!*
*ఇతరుల పొడ గిట్టనిదానా!!*
*పాలూ లేవ్, ఏమీ లేవ్*

అన్నది. ఆమె ఆశ్చర్యపోయి ఇంటిలోనికి వెళ్ళిపోయింది. ఆమె భర్త లేచి రోజూలాగానే కూరగాయలు కోయడానికి పెరడు వైపు వెళ్ళాడు. ఒక్క చెట్టుకూ కూరగాయలు లేవు. ఆశ్చర్యపోతూ వుంటే ఆ చెట్లు

*కాయల్లేవ్, గీయల్లేవ్*
*బుజ్జిపిట్టను తరిమిన వాడా!*
*ఇతరుల పొడ గిట్టనివాడా!!*
*కాయలు గీయలు ఏమీలేవ్*

అన్నాయి. ఆ భర్త కంగారుపడి, ఇంట్లోకి వచ్చేశాడు. భార్య స్నానపానాదులు ముగించుకుని పూజకు పూలు కోద్దామని తోటలోకి వెళ్ళింది. ఒక్క మొక్కకూ పూవ్వులు లేవు. అప్పుడా మొక్కలు

*పూవ్వులేవ్, గివ్వుల్లేవ్*
*బుజ్జిపిట్టను కొట్టినదానా!*
*ఇతరుల పొడ గిట్టనిదానా!!*
*పూవ్వులు గివ్వులు ఏమీలేవ్*

అన్నాయి. వీటన్నిటికీ కోపం రావడానికి కారణం ఆ భార్యాభర్తలకు అర్థమయింది.



అయినా వారిని మూర్ఖత్వం ఇంకా వదల్లేదు. నీళ్ళు తెద్దామని ఆమె రుసరుసలాడుతూ చెరువుకు వెళ్ళింది. ఆమె చెరువులో బిందె పెట్టగానే ఎంత ముంచినా బిందెలోకి నీళ్ళు రావట్లేదు. పైగా వెనక్కు వెనక్కు వెళ్ళిపోతున్నాయి. అప్పుడా చెరువు

*నీళ్ళూ లేవ్, గీళ్ళూ లేవ్*
*బుజ్జిపిట్టను కొట్టినదానా!*
*ఇతరుల పొడ గిట్టనిదానా!!*
*నీళ్ళూగీళ్ళూ ఏమీ లేవ్*

అన్నది. ఒక్క చుక్క కూడా నీళ్ళు ఇవ్వకుండా బిందెను ఒక్క తన్ను తన్నింది.

ఇవన్నీ చూశాక ఆ భార్యాభర్తలకు బుద్ధి వచ్చింది. ఇంక ఆ పొరపాటు చేయకూడదనుకున్నారు. ఆమె వెంటనే వెళ్ళి పక్షులు తాగడానికి చెట్టు కింద నీళ్ళు పెట్టింది. భర్త వెళ్ళి ధాన్యపు గింజలను చల్లాడు. కలిసి ఉండటంలోని ఆనందాన్ని, అవసరాన్ని గుర్తించారు

భార్య పరిగెత్తుకుంటూ వచ్చి జరిగిన విషయాలన్నీ చెప్పింది. భర్త తనను పెరట్లోని చెట్లు తిట్టాయని చెప్పాడు. వాళ్ళు తమ తప్పు తెలుసుకున్నారు. తమ చిన్నపాప కూడా ఈ మధ్య నవ్వడం మానేసిందని గుర్తించారు. ఎప్పుడూ బోసినవ్వులు నవ్వుతూ, కేరింతలు కొట్టే పాప కోపం చూసి వాళ్ళు తట్టుకోలేక పోయారు. నవ్వించడానికి ప్రయత్నించారు.

*నవ్వులు లేవ్, గివ్వులు లేవ్*
*బుజ్జిపిట్టను కొట్టిన అమ్మా!*
*ఇతరుల పొడ గిట్టని నాన్నా!!*
*నవ్వులు గివ్వులు ఏమీలేవ్*

అని అలిగి మూలకుపోయి కూర్చుంది.

ఇవన్నీ చూశాక ఆ భార్యాభర్తలకు బుద్ధి వచ్చింది. ఇంక ఆ పొరపాటు చేయకూడదనుకున్నారు. ఆమె వెంటనే వెళ్ళి పక్షులు తాగడానికి చెట్టు కింద నీళ్ళు పెట్టింది.

భర్త వెళ్ళి ధాన్యపు గింజలను చల్లాడు. కలిసి ఉండటంలోని ఆనందాన్ని, అవసరాన్ని గుర్తించారు. పక్షులన్నీ మెల్లగా ఒక్కొక్కటీ చెట్టు మీదకు వాలడం మొదలుపెట్టాయి. కొద్దిసేపటికి కొమ్మకొమ్మకూ పక్షులు నిండిపోయాయి. ఆనందంగా పాటలు పాడాయి.

ఇది చూసి తోటలోని మొక్కలు రంగురంగుల పూలనిచ్చాయి. చెరువు తియ్యని నీళ్ళను, ఆవు బిందెల నిండా పాలనూ ఇచ్చింది. పెరట్లో కూరగాయలు విరగకాశాయి.

పసిపాప బోసినవ్వులు నవ్వుతూ కేరింతలు కొట్టింది. ●